W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



1-4-2026

వరంగల్



## ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలి

దేశంలో నిరుద్యోగం లేకుండా ఉండాలంటే, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించి కొత్త వంగడాలను తయారు చేసి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసినప్పుడు మాత్రమే నిరుద్యోగం లేకుండా పోతుందని చంద్రకుమార్, కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు.

06

# మహిళలు బలమైన శక్తిగా నిలవాలి

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద



రాణి రుద్రమదేవి జిల్లా మహిళా సమాఖ్య, వరంగల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు డిఆర్డిఏ మీటింగ్ హాల్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, డీఆర్డీఓ రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళ లు తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని సూచిం చారు. సమాజంలో ఉన్న అసమాన తలను తొలగించేందుకు మహిళలు ముందుం డాలని, ఆర్థికంగా ఎదిగి బలమైన శక్తిగా నిలవాలని ప్రేరణాత్మకం గా పేర్కొన్నారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా సమాఖ్య తరఫున జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఆర్డీఓతో పాటు హాజరైన మహిళా అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజిత, కార్యదర్శి ఉమా, కోశాధికారి స్వప్న, ఎస్ ఈ ఆర్ పి, డీఆర్డీఏ, ఈజీఎస్ అధికారులు, సిబ్బంది, అన్ని మండలాల సమాఖ్య ప్రతినిధులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. మహా వరంగల్ బ్యూరో:

03






07

## వరంగల్ జిల్లాలో క్షుద్రపూజల కలకలం

వరంగల్ జిల్లా ర్వతగిరి మండలంలోని ద్లకొండ గ్రామంలో మంగళవారం దయం చోటుచేసుకున్న క్షుద్రపూజల ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.



02

## మహాలక్ష్మిపథకం విజయోత్సవం

మహాలక్ష్మి పథకం రాష్ట్ర చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలవుతున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ఈ నెల 29 నాటికి మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు జరిగి సుమారు రూ.10,000 కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా అయిన సందర్భంగా వరంగల్ ఆర్టీసీ ఆధ్వర్యంలో వరంగల్ బస్ స్టేషన్ ఆవరణలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

# జిల్లాలో ఘనంగా మహాలక్ష్మి పథకం విజయోత్సవం

## మహాలక్ష్మి పథకం చారిత్రక మైలురాయి.. నగర మేయర్, జిల్లా కలెక్టర్



**మహా వరంగల్ బ్యూరో:** మహాలక్ష్మి పథకం రాష్ట్ర చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలవుతున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ఈ నెల 29 నాటికి మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు జరిగి సుమారు రూ.10,000 కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా అయిన సందర్భంగా వరంగల్ ఆర్టీసీ ఆధ్వర్యంలో వరంగల్ బస్ స్టేషన్ ఆవరణలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి మేయర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, మార్చి నెల మహిళల అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణాల వల్ల మహిళలు వివిధ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి అవకాశాలను సులభంగా అందిపుచ్చుకుని, తమ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకునే అవకాశం పొందుతున్నారని అన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలు పట్టణాలకు వచ్చి వ్యాపారాలు నిర్వహించడం, తమ ఉత్పత్తులను విక్రయించడం సులభమవుతోందని, దీని ద్వారా వారి ఆదాయం పెరుగుతోందని వివరించారు. అదేవిధంగా, టెక్స్టైల్ పార్క్‌లో కేటెక్స్, యంగ్ వన్ వంటి ప్రముఖ సంస్థలు పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నాయని, మహిళలకు అవసరమైన శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా కావడం ఒక విశేషమని అన్నారు. వరంగల్ జిల్లాలో సుమారు 6 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదై రూ.270 కోట్ల ఆదా సాధించామని తెలిపారు. ఈ పథకం పట్ల మహిళల్లో పెరుగుతున్న స్పందనను టికెట్ల వినియోగం స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు. జిల్లా పరిధిలో గీసుగొండ, సంగెం మండలాలకు ఒక్కో ఎలక్ట్రిక్ బస్సును కేటాయించి మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. అదనంగా రూ.200 కోట్ల వ్యయంతో ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఆధునిక ఛార్జింగ్ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అనంతరం అత్యధికంగా బస్సు ప్రయాణాలు చేసిన వివిధ రంగాలకు చెందిన మహిళలను కలెక్టర్, మేయర్ లు శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, డీఆర్ఓ విజయలక్ష్మి, డీఆర్‌డీఓ రామ్ రెడ్డి, డిపో మేనేజర్ ధరం సింగ్, అసిస్టెంట్ మేనేజర్ నజియా సుల్తానా, తహసీల్దార్ శ్రీకాంత్ పాల్గొన్నారు.







# మహిళలు ఆర్థికంగా ఎదిగి బలమైన శక్తిగా నిలవాలి

## మహిళా సాధికారతతో సమ సమాజ నిర్మాణం సాధ్యం: కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**మహా వరంగల్ బ్యూరో:** రాణి రుద్రమదేవి జిల్లా మహిళా సమాఖ్య, వరంగల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు డిఆర్డిఏ మీటింగ్ హాల్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, డీఆర్డీఓ రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళ లు తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని సూచించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు మహిళలు ముందుండాలని, ఆర్థికంగా ఎదిగి బలమైన శక్తిగా నిలవాలని ప్రేరణాత్మకం గా పేర్కొన్నారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా సమాఖ్య తరపున జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఆర్డీఓతో పాటు హాజరైన మహిళా అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజిత, కార్యదర్శి ఉమా, కోశాధికారి స్వప్న, ఎస్ ఈ ఆర్ పి, డీఆర్డీఏ, ఈజీఎస్ అధికారులు, సిబ్బంది, అన్ని మండలాల సమాఖ్య ప్రతినిధులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



# కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

## మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా అరికట్టాలి... వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో:** కార్మికుల సంక్షేమ సేవల్లో పారదర్శకతను మరింత బలోపేతం చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పనితీరుకు సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందిన ఫిర్యాదుల పై సమీక్షించేందుకు, కార్మిక శాఖ అధికారులు, గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్మికుల నమోదు (రిజిస్ట్రేషన్), క్లెయిమ్ దరఖాస్తుల సమర్పణ, పరిశీలన, ఆమోద ప్రక్రియలు పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రక్రియలో మధ్యవర్తులు జోక్యం పెరుగుతుండటంతో నిజమైన లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనివల్ల వ్యవస్థ పై విశ్వాసం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. క్లెయిమ్‌ల ప్రాసెసింగ్‌లో ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పారదర్శక విధానాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, కార్మిక శాఖ అధికారులు గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, క్లెయిమ్‌ల పరిశీలన ఆమోద ప్రక్రియను పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికులు ఎటువంటి జోక్యం లేకుండా నేరుగా సంక్షేమ సేవలను పొందేలా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని, ప్రతి దశలో పారదర్శకత, జవాబుదారీతనం, విశ్వసనీయత ఉండేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు, ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలి

- డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆత్మ హత్యలను నివారించాలి
- జస్టిస్ బి చంద్రకుమార్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ







**మహా వరంగల్ బ్యూరో:** దేశంలో నిరుద్యోగం లేకుండా ఉండాలంటే, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించి కొత్త వంగడాలను తయారు చేసి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసినప్పుడు మాత్రమే నిరుద్యోగం లేకుండా పోతుందని బి. చంద్రకుమార్, కూరపాటి వెంకట్ నారాయణ అన్నారు. మంగళవారం వరంగల్ మహానగరం అబ్బని కుంట తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో రాష్ట్ర రైతుసంక్షేమ సమితి తో పాటు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. ఈ సదస్సు ప్రారంభం అయ్యే ముందు ఈ మధ్యకాలంలో మరణించిన రైతన్న ఉద్యమ నేత, అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత కుసం రాజమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని సదస్సు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ బి .చంద్రకుమార్ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ మన దేశంలో వ్యవసాయ రంగం 60% మంది ఆధారపడి జీవిస్తున్నారు ఇటువంటి రంగాన్ని బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలను కొనసాగించడం జరుగుతుంది. అప్పటి కేంద్ర ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలను ఆపాలంటే వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అనుకొని దీని నివారణకు ఏ రకంగా చర్యలు చేపట్టాలి అనే ఉద్దేశంతో డాక్టర్ స్వామినాథన్ కమిటీని వెయ్యడం జరిగింది. ఇట్టి కమిటీ అనేక రకాలుగా ఆలోచించి కొన్ని కొత్త వంగడాలను దిగుబడి పెరిగే విధంగా తయారుచేసి రైతాంగానికి దిగుబడి వచ్చే విధంగా విత్తనాలను అందించాలని ఇట్టి పంటలు ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేపట్టాలని రైతులకు రూపాయి పెట్టుబడికి మరో 50 పైసలు కలిపి మొత్తంగా రూపాయిన్నర అందించాలని ఆవిధంగా నివేదికను ప్రభుత్వానికి అందించడం జరిగింది. ఈరోజు వరకు ఏ ప్రభుత్వాలు చేయకుండా వ్యవసాయ రంగాన్ని ఏ రకంగా నిర్వీర్యం చేయాలనే విధంగా కేంద్ర ప్రభుత్వం ఈనాటి వరకు ఆలోచిస్తుంది ఇతర దేశాల కొన్ని పంటలను మన దేశంలో విచ్చలవిడిగా ఎలాంటి సుంఖాలు లేకుండా అమ్ముకునే విధంగా కేంద్ర ప్రభుత్వం వారికి అనుమతులు ఇవ్వడాన్ని చూస్తే మన వ్యవసాయ రంగాన్ని మరింత నిర్వీర్యం చేసే ఆలోచనతో ఉందని అన్నారు. దీని ఉద్దేశంగానే రైతులు పండిస్తున్న పంటలకు పూర్తిస్థాయిలో ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించకపోవడం నాణ్యమైన విత్తనాలను అందించకపోవడం విచ్చలవిడిగా విత్తన కంపెనీలకు అనుమతి ఇవ్వడం ఇట్టి కొన్ని కంపెనీలు నకిలీ విత్తనాలను తయారు చేయడం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందీయకపోవడం వలన నష్టంలో వ్యవసాయ రంగం ఉండడం జరుగుతుంది. రైతులకు విత్తనాలు ప్రభుత్వ పూర్తి కథతోనే ఇప్పటికైనా అందించాలి, పంటకు పెట్టిన పెట్టుబడి రాక అప్పుల ఊహిలో కోరికపోవడం రైతుల ఆత్మహత్యల పరంపర ఈరోజు వరకు కొనసాగుతూనే ఉన్నాయి ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయ రంగాన్ని ఆదుకునేది పోయి మన వ్యవసాయ రంగాన్ని నష్టం వాటిల్లే విధంగా కేంద్ర ప్రభుత్వం ముమ్మరంగా కొనసాగిస్తున్న వ్యవసాయ రంగాన్ని బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పే విధంగా ఈరోజు వరకు కూడా ప్రయత్నాలను కొనసాగిస్తూనే వస్తున్నదని రైతుల పంటలకు పూర్తిస్థాయిలో ఎరువులను అందించకపోవడం మూలంగా సరైన సమయంలో పంటకు ఎరువు వెయ్యకపోవడం నష్టాలకు దారితీస్తున్నది, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలంటే రైతులు, రైతు సంఘాలు ఐక్య ఉద్యమాలు చేయవలసిన అవసరం ఏర్పడిందని ఈ సదస్సును ఉద్దేశించి చంద్రకుమార్ గారు ప్రసంగించడం జరిగింది. ఈ సదస్సు కు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ రైతులు అనేక నష్ట కష్టాలకు ఓర్చుకొని పంటలు పండిస్తే సరైన ధరలు రాక పెట్టిన పెట్టుబడి రాకపోవడం మూలంగా అప్పుల ఊబీలో కూరుకుపోయి కొట్టుమిట్టు ఆడుతున్నారు. ఇట్టి పరిస్థితుల్లో ప్రభుత్వాలు రైతుల పంటలకు సరైన ధరలు ప్రకటించకపోగా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతోనే విదేశీ పంటల దిగుమతికి విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ, సుంకాలను ఎత్తివేసిన కారణంగానే మన పంటల కు సరైన ధరలు రాకపోవడానికి కారణమని అన్నారు రైతులు నష్టాలలో ఉంటేనే వ్యవసాయాన్ని వదిలి వేస్తారని ఉద్దేశంతో ఈ రకమైన దిగుమతులు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుంది దీని ఫలితంగానే మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చిన ఉద్దేశం అని అన్నారు. ఇట్టి చట్టాలను ఉపసంహరించుకుంటానని చెప్పిన మోడీ ఈ రోజు వరకు పూర్తిస్థాయిలో ఇట్టి చట్టాలను విరమించుకోకుండా ఎలాగైనా చట్టాలను అమలు చేసే విధంగా ప్రయత్నాలను కొనసాగిస్తున్నాడు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే విధంగా చూస్తున్నాడు, మన వ్యవసాయాన్ని నష్టాల్లో ఉండాలని ఉద్దేశంతోనే పంటలకు సరైన మద్దతు ధరలు ప్రకటించకుండా రైతును రాజును చేస్తానని మాటలు మాట్లాడుతూ రైతాంగాన్ని మభ్యపెడుతున్నారు. ఈ కార్యక్రమంలో సోమిడి శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు. ఓదల రాజయ్య తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి. సోమ రామ్మూర్తి తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్, పల్నాటి మల్లేశం రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ రైతు సంక్షేమ సమితి, వంగూరు నరసింహ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రైతు సంక్షేమ సమితి, సంగతి రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి, వన్నాల తిరుపతిరెడ్డి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రైతు ఐక్యవేదిక తెలంగాణ, ఇందూరి తిరుపతి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రైతు హక్కుల సాధన సమితి, మస్కు తిరుపతి కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు రైతు హక్కుల సాధన సమితి, ఊరటి అంశాల రెడ్డి హనుమకొండ జిల్లా అధ్యక్షులు తెలంగాణ రైతు సంఘం, మమ్మద్ షేక్ హుస్సేన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి తెలంగాణ రైతు సంఘం, వరికల కిషన్ రావు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు తెలంగాణ రైతు రక్షణ సమితి, 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



# పన్ను వసూళ్ల తీరును పరిశీలించిన కమీషనర్, కలెక్టర్

**మహా వరంగల్ బ్యూరో:** ఈ ఆర్థిక సం. చివరి రోజైన మంగళవారం (మార్చి 31) పన్ను వసూళ్ల తీరును హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ వరంగల్ ప్రాంతం లో క్షేత్ర స్థాయి లో పన్ను వసూళ్ల తీరును పరిశీలించారు. ఈ సందర్భం గా వరంగల్ పరిధి లోని జే పి ఎన్ రోడ్డు ప్రాంతం లో కొనసాగుతున్న పన్ను వసూళ్ల విధానాన్ని పరిశీలించిన కలెక్టర్ పూర్తి స్థాయిలో పన్ను లు వసూళ్లు చేసేలా అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా నగరానికి చెందిన 33 వ డివిజన్ కు చెందిన కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ దంపతులు వారు చెల్లించాల్సిన ఆస్తి పన్ను ను కలెక్టర్ కు అందజేయగా ఇందుకు సంబంధించిన రసీదును కలెక్టర్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఆర్ ఓ శ్రీనివాస్ టి పి ఎస్ అనిల్, ఆర్ ఐ అశోక్, వార్డు ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## రంగశాయిపేటలో ఘనంగా ప్రభ బండ్ల జాతర



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేటలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీరామనవమి వేడుకలలో భాగంగా మంగళవారం నిర్వహించిన ప్రభ బండ్ల జాతర విశేషంగా ఆకట్టుకుంది. ఈ జాతర కేవలం ఉత్సవ కార్యక్రమంలా మాత్రమే కాకుండా, గ్రామీణ సంస్కృతి, వృత్తి ఆధారిత సమాజాల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ముఖ్యంగా శాలివాహన (కుమ్మరి) కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా ఎడ్ల బండ్లను అందంగా అలంకరించారు. ఎద్దులపై రంగులు చల్లి, బండ్లకు జెండాలు కట్టి, పూలతో రాముని చిత్రపటాన్ని అలంకరించి వీధుల వెంట భారీ ర్యాలీగా తీసుకెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి బండి ఒక ప్రత్యేకతను చాటుతూ, కళాత్మకతను ప్రతిబింబించింది. డీజే పాటలతో యువత ఉత్సాహంగా పాల్గొనగా, పెద్దలు సంప్రదాయాన్ని కొనసాగించే బాధ్యతతో ఈ వేడుకలో భాగమయ్యారు. సంప్రదాయం--ఆధునికత కలయికగా ఈ జాతర కొనసాగడం విశేషం. గ్రామీణ జీవన విధానంలో ఎడ్ల బండ్ల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, ఈ కార్యక్రమం పాత సంప్రదాయాలకు కొత్త ఊపిరి పోసింది. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకటరామ నరసింహ శాస్త్రి, ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, ఖిలా వరంగల్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ కేడల జనార్ధన్, గంద్రాతి కుమార్(జీకే), ఆలయ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నరసింహ శాస్త్రి, ఆలయ ధర్మకర్తలు ఆవునూరి కుమారస్వామి, వద్దిరాజు శ్రీనివాసరావు, విలాసాగరం శ్రీనువాసు(చిన్న), సోమ అనిల్, బొల్లెపల్లి సరిత, రంగశాయిపేట శంభునిపేట శ్రీ శాలివాహన (కుమ్మరి) వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాలొని జాతరను విజయవంతం చేశారు. సమాజంలోని వివిధ వర్గాలు ఒకే వేదికపై కలిసిన ఈ సందర్భం సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. మొత్తంగా, రంగశాయిపేట బండ్ల జాతర గ్రామీణ సంస్కృతిని సజీవంగా నిలుపుతూ, తరతరాలకు సంక్రమించే సంప్రదాయ విలువలను గుర్తుచేసింది.



# మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యం

**హన్మకొండ మహా:** మహిళల భద్రతే షీ టీం ప్రధాన లక్ష్యమని ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ కే సుజాత హెచ్చరించారు. ఈ సందర్భంగా హనుమకొండ చిల్డ్రన్స్ పార్క్ వద్ద రెక్కీ నిర్వహించి ముగ్గురు ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా షీ టీమ్ బృందం అదుపులోకి తీసుకున్నారు. ఎవరైనా భౌతికంగా గానీ, సోషల్ మీడియాలో గానీ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ సుజాత హెచ్చరించారు. చిల్డ్రన్స్ పార్క్ ఏరియాలో పట్టుబడిన ముగ్గురు యువకులకు తమదైన శైలిలో షీ టీమ్ సిబ్బంది కౌన్సిలింగ్ ఇచ్చారు. మహిళల భద్రతే లక్ష్యంగా షీ టీమ్ పని చేస్తోందని, వేధింపులు ఎదురైతే భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆకతాయిల బెడద ఉంటే 8712685257, 8712685142, 8712685270 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసు అధికారులు సుజాత, స్వాతి, యాదగిరి విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణ మహారాధ మహోత్సవం

### పాల్గొన్న డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**మహా వరంగల్ బ్యూరో:** శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా మడికొండలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెట్టుగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం సీతారాముల కళ్యాణ మహారాధ ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ వేడుకలో పాల్గొనడం సంతోషకరమని, ఆ దేవుని కృపతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
1-4-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# వరంగల్ జిల్లాలో క్షుద్రపూజల కలకలం

## కట్టుకున్న భార్యపైనే 'కక్ష'పూజలు!

## వడ్లకొండ ఆలయ సమీపంలో ఆనవాళ్లు

## భర్తపై బాధితురాలి ఫిర్యాదు

**పర్వతగిరి, మహా:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో మంగళవారం ఉదయం చోటుచేసుకున్న క్షుద్రపూజల ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కట్టుకున్న భార్యను, కన్నబిడ్డలను వదిలించుకోవాలనే దుర్బుద్ధితో ఓ భర్త అమానుషానికి ఒడిగట్టడం భయాందోళనలకు గురిచేసింది. గ్రామ శివారులోని ప్రసిద్ధ కంఠమహేశ్వర స్వామి దేవాలయ సమీపంలో ఉన్న ఓ మర్రి చెట్టు కింద ఈ క్షుద్రపూజలు జరిగినట్లు స్థానికులు గుర్తించారు. ఘటనా స్థలంలో లభించిన ఆధారాలు, బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గ్రామ శివారులో పూజలు జరిగిన ప్రాంతంలో మద్దెబోయిన కవిత అనే మహిళకు చెందిన పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో లభించింది. ఆ ఫోటోపై కుంకుమ చల్లి, క్షుద్ర పూజలు నిర్వహించిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపించాయి. దేవాలయ పరిసరాల్లో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగడంపై భక్తులు, గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పర్వతగిరి పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని ఆధారాలను సేకరించారు. మూఢనమ్మకాలతో ఇతరుల ప్రాణాలకు హాని తలపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై బాధితురాలు కవిత పోలీసులకు ఫిర్యాదు చేస్తూ తన భర్త రాజుపై సంచలన ఆరోపణలు చేశారు. వివాహేతర సంబంధం పెట్టుకున్న తన



భర్త, తనను మరియు పిల్లలను చంపేయాలనే ఉద్దేశంతోనే ఈ పూజలు చేయించాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనూ ఇలాంటి క్షుద్రపూజల వల్లే తన ఒక కుమారుడు మరణించాడని, ఇప్పుడు తనపై, తన కూతురిపై కక్షగట్టాడని కన్నీటిపర్యంతమయ్యారు. భర్త అక్రమ సంబంధంపై గతంలో కోర్టును ఆశ్రయించగా, పిల్లల పేరు మీద వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని న్యాయస్థానం తీర్పునిచ్చిందని, ఆ భూమిని దక్కించుకోకుండా చేసేందుకే తమను వదిలించుకోవాలని భర్త ఈ కుట్ర పన్నాడని ఆమె పేర్కొన్నారు. నిందితుడైన రాజుపై చట్టపరమైన చర్యలు తీసుకుని, తమకు రక్షణ కల్పించాలని బాధితురాలు పోలీసులను వేడుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.